మువ్వన్నెల రెపరెపలు

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేశారు. సూర్యాపేటలో ఎంపీ రఘువీర్‌రెడ్డి జెండా ఎగురవేయగా.. కోదాడలో ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ 100 అడుగుల జెండాను ప్రారంభించారు. తిరుమలగిరిలో మందుల సామేల్, కోదాడలో మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ జెండా ఎగురవేశారు. సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, కోదాడ, సూర్యాపేటలో జడ్జీలు శ్యామ్ సుందర్, గోవర్ధన్‌రెడ్డి, సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ జెండా ఎగురవేశారు.

బొడ్రాయి బజార్ : సూర్యాపేట కలెక్టరేట్‌లో జెండాకు సెల్యూట్ చేస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

బొడ్రాయి బజార్ : సూర్యాపేట దిగుమతి హమాలీ యూనియన్ కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న నల్లగొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి

బొడ్రాయి బజార్ : జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

కోదాడ టౌన్ : కోదాడ కోర్టు సముదాయం వద్ద జెండా ఎగురవేస్తున్న ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్ సుందర్

సూర్యాపేట లీగల్ : కోర్టులో జెండా ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డి

సూర్యాపేట అర్బన్ : జాతీయ జండాకు సెల్యూట్ చేస్తున్న ఎస్పీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశులు

సూర్యాపేట రూరల్ : ఆర్డీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ వేణుమాధవరావు

మద్దిరాల : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్, నాయకులు

తిరుమలగిరి(నాగారం) : నాగారంలో జెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య

కోదాడ టౌన్ : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ టౌన్ : వంద అడుగుల జాతీయ పతాకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

బొడ్రాయి బజార్ : సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ అన్నపూర్ణ

నేరేడుచర్ల : మున్సిపల్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్

మేళ్లచెర్వు : మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ప్రత్యేకాధికారి పద్మ

మోతె : తాసీల్దార్ కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న అధికారులు

చివ్వెంల : తాసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న తాసీల్దార్ కృష్ణయ్య, సిబ్బంది

పాలకవీడు : మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీడీఓ లక్ష్మి

పెన్‌పహాడ్ : జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న తాసీల్దార్ బాలూనాయక్

మఠంపల్లి : తాసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న తాసీల్దార్ మంగా రాథోడ్

హుజూర్‌నగర్ : బీఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న మాజీ జడ్పీటీసీ కొప్పులసైదిరెడ్డి

కోదాడ రూరల్ : కోదాడ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల ర్యాలీ

చింతలపాలెం : జెండా ఎగురవేస్తున్న తాసీల్దార్ సురేందర్‌రెడ్డి

తిరుమలగిరి : మున్సిపాలిటీలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ

తిరుమలగిరి(నాగారం) : జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న తాసీల్దార్ బ్రహ్మయ్య, అధికారులు

మద్దిరాల : జాతీయ జెండాకు వందనం చేస్తున్న తాసీల్దార్ అమీన్‌సింగ్

నూతనకల్ : జెండాకు సెల్యూట్ చేస్తున్న తాసీల్దార్ శ్రీనివాస్‌రావు

నూతనకల్ : జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య

అర్వపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న జిల్లా వ్యావసాయ, మండల ప్రత్యేకాధికారి శ్రీధర్‌రెడ్డి

సూర్యాపేటలో డివిజన్ తాపీ పనివారల సంఘం ఆధ్వర్యంలో..

గరిడేపల్లి : తాసీల్దార్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగురవేస్తున్న తాసీల్దార్ బండా కవితారెడ్డి

తిరుమలగిరి (తుంగతుర్తి) : రైతు సేవా సహకార సంఘంలో జెండా ఆవిష్కరిస్తున్న ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సైదులు

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయంలో..

రామగిరి : నల్లగొండలోని చర్లపల్లిలో గల 'నమస్తే తెలంగాణ'యూనిట్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎడిషన్ ఇన్‌చార్జి మడూరి నరేంద్రాచారి జాతీయ జెండా ఎగురవేశారు. బ్రాంచ్ మేనేజర్ టి.మహేందర్, బ్యూరో ఇన్‌చార్జి మర్రి మహేందర్‌రెడ్డి, ఏడీవీటీ ఇన్‌చార్జి కైరంకొండ శివ, సబ్‌ఎడిటర్లు, తాడిశెట్టి లక్ష్మీ నారాయణ, షేక్ ఆరిఫ్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

నల్లగొండ చర్లపల్లిలోని నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయంలో..

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రార్ తనవా చేయించుకొని **మాతంగి మున్నికాదేవి** D/o: మాతంగి బసవయ్య,**వయస్సు:**30సం॥లు,**వృత్తి:**గృహిణి, **నివాసం:** ఇ.నెం. 625, ఇందిరమ్మ కాలనీ, కోదాడ టౌన్, సూర్యాపేట జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 8 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: నల్గొండ జిల్లా రిజిస్ట్రారు వారి అజ్ఞాయిషీకి లోబడి కోదాడ సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయాధిన పరిధిలో యున్న సూర్యాపేటజిల్లా, మునగాల మండలము, తాడువాయిగ్రామ పంచాయితీ మరియ తాడువాయి రెవిన్యూ లిమిట్స్ లో గ్రామకంఠం నందు బ్లాక్ నెం.6 నందు ఇంటి నెం.6-77/A గా గల ఎసిసి రూఫింగ్ నిర్మాణము : 640 SFT లుగా గల నివాస గృహము. **డాక్యుమెంట్ నెం. 5714/2024,** ఈ ఇంటికి సంబంధించిన అన్ని మనుషులు యక్తముగాగల గిఫ్ట్ డీడ్స్తేదము : 450 చ॥గ॥లకు సరియగు 376.2 చ॥మీ॥, Assessment No.578 గా గల స్థిరాస్తినకు హద్దులు : **ఉత్తరము** : కత్తి చిన్న నర్సయ్య గారి ఇల్లు, **దక్షిణము** : కత్తి రామ కోటయ్య గారి ఇల్లు, **తూర్పు** : గ్రామపంచాయితీ సిసి రోడ్డు, **పడమర:** గ్రామపంచాయితీ సిసి రోడ్డు,

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నేరేడుచర్ల పోస్ట్ ఆఫీస్‌కు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఆవార్డు

నేరేడుచర్ల, ఆగస్టు 15 : రాష్ట్రంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను నేరేడుచర్ల పోస్ట్ ఆఫీస్‌కు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఆవార్డు వరించింది. చీఫ్ పోస్ట్ మాస్టర్ డాక్టర్ పీవీఎస్ రెడ్డి ఆవార్డును పోస్ట్ ఆఫీస్‌కు పంపించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇన్‌చార్జి పోస్ట్ మాస్టర్ కె.దయాకర్, సిబ్బంది అశ్విని, నాగరాజు, శివ, మనోజ్, నీరజ్, ఏజెంట్లు పరమేశం, మురళి ఆవార్డును ప్రదర్శించారు.

ఉత్తమ అవార్డుతో కార్యాలయ సిబ్బంది

ఆర్టీసీ డిపోలో ఆలస్యంగా జెండావిష్కరణ

సూర్యాపేట అర్బన్, ఆగస్టు 15 : జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో జాతీయ జండాను 10 గంటల తరువాత ఎగురవేశారు. డిపో మేనేజర్ సెలవులో ఉండడంతో కోదాడ డీఎం శ్రీహరికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఉదయాన్నే అన్ని ఏర్పాట్లు చేసి పెట్టగా ఇన్‌చార్జి డీఎం ఆలస్యంగా రావడంతో 8 గంటలకు జరుగాల్సిన జెండావిష్కరణ 10 గంటల తరువాత జరిగింది. దీంతో సిబ్బంది రెండు గంటల పాటు వేచి చూడాల్సి వచ్చింది. సీనియర్ ఉద్యోగులకు బాధ్యతలు అప్పగిస్తే కార్యక్రమం త్వరగా అయిపోయేదని సిబ్బంది చర్చించుకుంటున్నారు. ఇదే విషయమై ఇన్‌చార్జి డీఎం శ్రీహరిని వివరణ కోరగా.. కోదాడ డిపోలో జెండా ఆవిష్కరించి సూర్యాపేటకు వచ్చే వరకు ఆలస్యమైందని తెలిపారు.

గడ్డిపల్లి కేవికే శాస్త్రవేత్తలకు ప్రశంసా ప్రతాలు

నేరేడుచర్ల(గరిడేపల్లి) ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కేవీకే సీనియర్ శాస్త్రవేత్త, ఇన్‌చార్జి డి.నరేశ్, మృత్తిక శాస్త్రవేత్త కిరణ్ గురువారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశంసా పత్రాలు అందుకోవడంతో బాధ్యత పెరిగిందని, ఇంకా ఎక్కువ మొత్తంలో విస్తరణ కార్యక్రమాలు చేపట్టి కేవీకేను ఉన్నత స్థాయిలో నిలుపుతామన్నారు.

కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త డి.నరేశ్

ఉత్తమ సేవలకు గాను సూర్యాపేట లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీకి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గురువారం ప్రశంసా పత్రం అందజేశారు.

ఏసయ్య దీవెనలు ప్రజలందరిపై ఉండాలి : ఎమ్మెల్యే పద్మావతి

కోదాడటౌన్, ఆగస్టు 15 : ఏసయ్య దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. పట్టణంలోని నయానగర్‌లో గల బాపిస్టు చర్చిలో పాస్టర్స్ ఫెలోషిప్ నియోజకవర్గ అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ ఏసయ్య ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మహాస్తుతి యాగము సువార్త సభను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో క్రైస్తవ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

లింగయ్యకు మాజీ ఎమ్మెల్యే నివాళి

మోతె, ఆగస్టు 15 : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శీలం సైదులు యాదవ్ తండ్రి లింగయ్య మృతి చెందగా మండలం పరిధిలోని నరసింహాపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గురువారం పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీలు అరె లింగారెడ్డి, చింత కవితారెడ్డి, ఝాన్సీ, శంకర్ నాయక్, నాయకులు, సిరికొండ సొసైటీ చైర్మన్లు, కొండపల్లి మల్సూర్, కండక్టర్ వెంకన్న, వెంకన్న, శంకర్‌నాయక్, గాంధీ, బాబు, సంజీవ్‌రెడ్డి, నూకల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జానకీనగర్‌లో విషజ్వరాలు

చిలుకూరు, ఆగస్టు 15 : మండలంలోని జానకీనగర్ గ్రామంలో విష జ్వరాలు బాధిస్తున్నాయి. ఇప్పటి వరకు సుమారు 100 డెంగీ కేసులు నమోదైనట్లు సమాచారం. వీరంతా ప్రైవేట్ దవాఖానల్లో చికిత్స పొందుతున్నట్లుగా తెలిసింది. గ్రామంలో పారిశుధ్యం పడకేయడంతోనే వ్యాధులు ప్రబలుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు, వైద్యసిబ్బంది స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జానకీనగర్‌లో ఇంటి వద్ద చికిత్స పొందుతున్న బాధితుడు

మొక్కలు నాటి సంరక్షించాలి : ధనలక్ష్మి

మోతె, ఆగస్టు 15 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ ధనలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో గురువారం స్వచ్ఛదనం -పచ్చదనంలో భాగంగా ఆమె మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.